జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

శుక్రవారం | 22 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 5


## సక్రమంగా ధాన్యం దిగుమతి చేసుకోవాలి..

వసుంధర రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



2లో...






# ఘనంగా కానిస్టేబుల్ పాసింగ్ అవుట్ పరేడ్

### 1350 మంది కానిస్టేబుళ్ళకు శిక్షణ పూర్తి

*కరీంనగర్ క్రైం, నవంబర్ 21, ప్రజాజ్యోతి,*

కానిస్టేబుల్లు తొమ్మిది నెలల శిక్షణ పూర్తి చేసిన సందర్భంగా కరీంనగర్ సిటీ ట్రైనింగ్ సెంటర్ లో,రాంనగర్ లోని పోలీస్ శిక్షణ కళాశాలలో పాసింగ్ అవుట్ పరేడ్ ను గురువారం ఘనంగా నిర్వహించారు,కరీంనగర్ సిటీ ట్రైనింగ్ సెంటర్ లో రాచకొండ కమీషనరేట్ కి చెందిన 248 మంది ఏఆర్ కానిస్టేబుల్లకు,రాంనగర్ లోని పోలీస్ శిక్షణ కళాశాలలో 1102 మంది ఎస్సీటీపీసీఎస్ సివిల్,ఏఆర్ మొత్తం 1350 కానిస్టేబుల్లకు 9 నెలల శిక్షణ పూర్తి అయ్యింది,ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా డైరెక్టర్ జనరల్,తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ వి. బి. కమలాసన్ రెడ్డి,రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ, డైరెక్టర్ జనరల్ విజయ్ కుమార్ హాజరయ్యారు,ముఖ్య అతిథికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి స్వాగతం పలికారు,అలాగే పరేడ్ కమాండర్ గౌరవ వందనం అందజేశారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధి వి బి కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ శిలలుగా ట్రైనింగ్ లో చేరిన 248 మంది ట్రైనీ కానిస్టేబల్స్ ని శిల్పాలుగా తీర్చిదిద్దిన సీటీసీ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.09 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ఎంతో కష్టపడి విజయవంతంగా పూర్తి చేసినందుకు వారందిరిని అభినందించారు.శిక్షణలో చాలా వరకు ఉన్నత చదువులు అభ్యసించినవారే ఉండడం సంతోషం కలిగించిందన్నారు.పోలీస్ శాఖలో చేరినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించారు.పోలీస్ ఉద్యోగం అంటేనే త్యాగానికి ప్రతీక అన్నారు. ఉద్యోగంలో నిత్యం అనేక సవాళ్లు ఎదురవుతాయని వాటిని ఎదుర్కొని పరిష్కరించేందుకు ఎల్లపుడు సిద్ధంగా ఉండాలన్నారు.నిత్యం నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు

మిగతా 2లో...

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - డిఎంహెచ్ఓ వెంకటరమణ



*హుజురాబాద్, నవంబర్ 21, ప్రజా జ్యోతి:*

చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిఎం హెచ్ ఓ వెంకటరమణ ఆసుపత్రి సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఆయన హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని చిన్న పిల్లల పరిరక్షణ కేంద్రం, కార్మికుల గదిని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ... మోతాదుకు మించి అంటీబయాటిక్ వాడడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆయన తెలిపారు.మితి మీరిన స్థాయిలో యాంటీబయాటిక్ ను వాడకూడదని ఆయన సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలను చేయాలని తెలిపారు. అనంతరం డిఎంహెచ్ వో గా బాధ్యతలు చేపట్టిన తరువాత మొట్టమొదటిసారిగా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి విచ్చేసిన వెంకటరమణ ఆసుపత్రి సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ వో చందు, ఆర్ఎంవో సుధాకర్ రావు, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ క్రైమ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

### ఎన్ ఫోర్స్ డైరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డి




*కరీంనగర్ క్రైం, నవంబర్ 21, ప్రజాజ్యోతి,*

ఎక్సైజ్ క్రైమ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ వి.బీ.కమలాసన్ రెడ్డి అదేశించారు.గురువారం కరీంనగర్ ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ కార్యాలయంలో కరీంనగర్ డివిజన్ ఎక్సైజ్ అధికారులతో ఎన్ ఫోర్స్ డైరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు,కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల ఎక్సైజ్ సూపరిండెట్ల పరిధిలో జరుగుతున్న పని తీరుపై సమీక్షించారు. ఎక్సైజ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఎక్సైజ్ అధికారులు డ్రగ్స్, గంజాయి, నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ తోపాటు నాటుసారా తయారీ, రవాణ, అమ్మకాలపై పై ప్రత్యేకంగా నిఘా పెట్టాలన్నారు.వీటితోపాటు పోలీస్ స్టేషన్లలో వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయి, డ్రగ్స్ ను డిస్పోజల్ అధికారి అనుమతితో

మిగతా 2లో...

## నిరుద్యోగ నిర్మూలనకు మొదటి ప్రాధాన్యత

పట్టభద్రుల ప్రతినిధిగా మండలిలో సమస్యలు పరిష్కరిస్తా...

ఆర్మూరు పట్టణంలో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం



*కరీంనగర్ బ్యూరో, నవంబర్ 21, (ప్రజాజ్యోతి)*

రానున్న పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే నిరుద్యోగ నిర్మూలనకు మొదటి ప్రధాన్యతను ఇస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేసారు.గురువారం ఆర్మూర్ పట్టణంలో పలువురు పట్టభద్రులను, న్యాయవాదులను కలసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు పలుకలాని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

మిగతా 2లో...

# జేఎన్టీయూ కళాశాల విద్యార్థి అదృశ్యం

★ అప్రమత్తమైన పోలీసులు

**కొడిమ్యాల,నవంబర్ 21,(ప్రజాజ్యోతి ):**



నాచుపల్లి జేఎన్టీయూ కళాశాల విద్యార్థి అదృశ్యమైన సంఘటన కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.కళాశాల ప్రిన్సిపాల్ డా.ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం కొడిమ్యాల మండలం నాచుపల్లి జేఎన్టీయూ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ సెకండియర్ చదువుతున్న ఏ.హితేష్ ఈ నెల19 న సాయంత్రం 5గంటల సమయంలో పర్మిషన్ లేకుండా హాస్టల్ నుండి బయటకు వెళ్లినట్లు,హాస్టల్ కేర్ టెకర్ గా విధులు నిర్వహిస్తున్న యుగేందర్ ద్వారా తెలుసుకున్న తాము బుధవారం కొడిమ్యాల పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ విషయమై విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అం దించగా ఇంటికి రాలేదని,తమ బంధువుల ఇంటికి వెల్లారేమోనని కనుకున్న కూడా ఆచూకీ లభించలేదని పేర్కొన్నారు.తప్పిపోయిన వ్యక్తి వయస్సు 19సంవత్సరాలు,తెలుపు రంగు కలిగి,ఎత్తు అందదా 5.3 ఉంటాడని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రాజు తెలిపాడు.

# మాజీజడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ ను పరామర్శించిన జెఎస్ఆర్

★ రవీందర్ ఆరోగ్య పరిస్థితిని వైద్యుడిని అడిగి తెలుసుకున్న సురేందర్ రెడ్డి

**చిగురుమామిడి నవంబర్ 21(ప్రజాజ్యోతి )**



అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల తాజా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ ను బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి గురువారం పరామర్శించారు.ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని హైదారాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె ఎస్ ఆర్ రవీందర్ ను పరామర్శించి వారి ఆరోగ్య వివరాలను డాక్టర్ లను అడిగి తెలుకోగా 4,5రోజుల్లో డిచ్చార్జి చేస్తామని తెలిపారని జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి వివరించారు.

# మత్స్యకారులే రాష్ట్ర ప్రగతికి సోపానాలు

**సుల్తానాబాద్ నవంబర్ 21(ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యకారులేరాష్ట్రప్రగతికిసోపానాలనిరాష్ట్రముదిరాజ్ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సుల్తానాబాద్ పట్టణంలోని పూసాల మత్స్య పారిశ్రామికసహకార సంఘం అధ్యక్షుడు గుర్రాల మల్లేశం అన్నారు.ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం,ప్రపంచమత్స్యదినోత్సవంపురస్కరించుకొనిఉమ్మడికరీంనగర్ జిల్లా కేంద్రంలోని ముదిరాజ్ భవన్ లో గుర్రాల మల్లేష్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఎగురవేసి వేడుకల్లో నిర్వహించారు. అనంతరం గుర్రాల మల్లేశం మాట్లాడుతూ ముదిరాజుల బిడ్డలు ఏళ్ల తరబడి తమ హక్కుల సాధన కోసం పోరాటాలు చేస్తూనే ఉన్నారని గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముదిరాజుల భవిష్యత్తు కోసం ప్రత్యేక జీవోను తీసుకువచ్చి బీసీ డీ నుండి ఏ లో చేర్చే ప్రక్రియలో భాగంగా ఆడినెస్ జారీ చేసిన కొందరు కావాలని కుట్రపూరితంగా అక్రమ కేసులు వేసి ముదిరాజుజాతిని అని చూపిస్తున్నారని అన్నారు.కామారెడ్డి జిల్లాలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన డిక్లరేషన్లు అమలు చేయాలని, ముదిరాజ్ జాతిలో జన్మించిన ఎందరోవిద్యార్థులుతమకు అవకాశాలు రాకనిరాశ నిస్పృహలకు లోనయ్యారనిప్రస్తుత ప్రభుత్వంప్రకటించిన విధం గా ముదిరాజులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతు సమన్వయ సమితి జిల్లామాజీ అధ్యక్షుడుగూడెల్లి తిరుపతి, ఆప్కాబ్ రాష్ట్రమాజీడైరెక్టర్ గర్రగంటి కుమార్ బాబు, జిల్లా డైరెక్టర్ శ్రీనివాస్,ముదిరాజ్ సంఘం నాయకులు బోయిని వినోద్, పండుగ నాగరాజు, భూమేష్తో పాటు పాల్గొన్నారు.



# సక్రమంగా ధాన్యం దిగుమతి చేసుకోవాలి

**సుల్తానాబాద్, నవంబర్ 21(ప్రజా జ్యోతి )**



రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతి చేసే ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలం పూసాల పరిధిలో గల ఉన్నవసుంధర రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రైస్ మిల్లు కు అలాట్ ధాన్యం కోనుగోలు కేంద్రాలు, ఇప్పటి వరకు ఎంత ధాన్యం వచ్చింది, వాటి వివరాలను , రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యం సంబంధించి రైస్ మిల్లుల వద్ద త్వరగా దిగుమతి చేసుకునేలా చూడాలని, రైస్ మిల్లులు వద్ద ఎక్కువ సమయం ధాన్యం వాహనాలు వెయిట్ చేయకుండా చూడాలని, అవసరమైన మేర హమాలీలు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను త్వరితగతిన ఓపిఎంఎస్ వెబ్ సైట్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ నిర్మూలనకు మొదటి ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి... )

రాష్ట్రవ్యాప్తంగా చాలాచోట్లకోర్టులకుపక్క భవనాలు లేక,అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని తాను ఎమ్మెల్సీగా గెలిచిన తరువాత అన్ని కోర్టులకు పక్క భవనాలను నియమిస్తామని అన్నారు.న్యాయవాద వృత్తి లోకి కొత్తగా వస్తున్న యువ న్యాయవాదులకు 5వేల గౌరవ వేతనం తో పాటు న్యాయవాదుల ప్రధాన డిమాండ్ అయిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుతో పాటు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇప్పించెందుకు కృషి చేస్తానని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 317 జీవో ద్వారా ఎంతో మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇతర ప్రాంతాల్లో ఉద్యోగం చేస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.వారి స్థానికతను దృష్టిలో ఉంచుకొని సొంత జిల్లాలకు బదిలీ అయ్యేవిధంగా కృషిచేసి వారికి బాసటగా నిలుస్తానని వెల్లడించారు.రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ బేసిక్, అవుట్ సోర్సింగ్, గెస్ట్ లెక్షరర్లకు ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 010 పద్దు ద్వారా వేతనాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన జాబు క్యాలెండర్ అమలు అయ్యేవిధంగా కృషిచేస్తానని ప్రభుత్వంలోని వివిధ రంగాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులతో పాటు,

**మినిమమ్ బేసిక్ శాలరీ**

అందించేందుకు కృషిచేస్తానని అన్నారు. ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యానికి గత కొన్ని నెలలుగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదలకు సహకరిస్తానని అన్నారు ఓటు నమోదు చేసుకొని పట్టభద్రులకు కోసం నవంబర్ 23 నుండి డిసెంబర్ 09 వరకు ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించిందని ప్రతి పట్టభద్రుడు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే పట్టభద్రుల ప్రతినిధిగా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

# ఎక్సైజ్ క్రైమ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి... )

కాల్చివేయాలని అన్నారు.ఇతర రాష్ట్రాల నుంచి మద్యం రాకుండ చర్యలు పేట్టాలన్నారు. స్టేషన్లలో చార్జ్షీట్ వేయని కేసుల్లో వెంటనే చార్జ్షీట్స్ వేయాలని కేసుల్లో శిక్షలు పడేవిధాంగా చర్యలు చేపడితే ఎక్సైజ్ క్రైమ్ చేయాలంటే నేరస్థులు భయపడుతారని అన్నారు. మద్యం ఎంఆర్ పీ ధరలు కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు జరిపే విషయంపై కూడ చర్యలు చేపట్టాలన్నారు. ఎక్సైజ్ సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇస్తూ మంచి ఫలితాలను రాబాట్టాలన్నారు. ఈ ఎక్సైజ్ సమీక్షా సమావేశంలో కరీంనగర్ డిప్యూటి కమిషనర్ టి.డెవిడ్ రవికాంత్, అసిస్టేంట్ కమిషనర్ కె.వరప్రసాద్, కరీంనగర్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, పెద్దపల్లి ఎక్సైజ్ సూపరిండెంట్లు పి.శ్రీనివాసరావు, ఏ.సత్యనారాయణ, ఎస్ .పంచాక్షరీ, ఆర్. మల్లారెడ్డిలు పాల్గొన్నారు.

# ఘనంగా కానిస్టేబుల్ పాసింగ్ అవుట్ పరేడ్





(మొదటి పేజీ తరువాయి... )

పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించడం గొప్ప అవకాశంగా భావించాలన్నారు. నిష్పక్షపాతంగా నిజాయితితో పనిచేసి పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచాలన్నారు. ఫిసికల్ ఫిట్ నెస్ ని కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.సీటీసీ ప్రినిసిపాల్ శిక్షణ పూర్తి చేసిన ట్రైనీ కానిస్టేబుళ్ళచే పోలీస్ శాఖలో ఎంతో నిజాయితీ తో, అంకిత భావంతో ప్రజలకు సేవలందిస్తామని ప్రమాణం చేయించారు.

రాష్ట్రఅవినీతి నిరోధక శాఖ, డైరెక్టర్ జనరల్ విజయ్ కుమార్ శిక్షణార్థులను ఉద్దేశించిమాట్లాడుతూ శిక్షణార్థులు సాంకేతికతను మెరుగు పరుచుకొని చట్టాలపై అవగాహనా పెంచుకుంటూ మానసికంగా, శారీరకంగా సన్నద్ధం కావాలని కోరారు, అలాగే ఉద్యోగంలో క్రమశిక్షణతో పాటు ప్రజల హక్కులను కాపాడుతూ వారి పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ, పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులు మహిళలు, పిల్లలు, వృద్ధుల పట్ల నిస్వార్థంగా నిజాయితీతో సేవ చేసినపుడే పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం పెరుగుతుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీటీసీ ప్రిన్సిపాల్ అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ,సీటీసీ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ,పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాస్,వైస్ ప్రిన్సిపాల్ ఏసీపీ వేణుగోపాల్,కమీషనరేట్ చెందిన అధికారులు సీటీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మాలల ఒత్తిడి తో ఎస్సీ వర్గీకరణను జాప్యం చేస్తున్న సీఎం

### ఎస్సీ వర్గీకరణ అమలు కోసం పోరాటమే మార్గం..

### ఈ నెల 30న ఎమ్మార్పీఎస్ జమ్మికుంట మండల కమిటీ ఎన్నిక

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ.



**జమ్మికుంట, నవంబర్ 21,ప్రజాజ్యోతి:**

ఎస్సీ వర్గీకరణను అమలు చేసి దేశం లోనే తెలంగాణను తొలి రాష్ట్రంగా నిల బెడుతామని అసెంబ్లీలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మాటను వంద రోజులు గడిచినా నిలబెట్టుకోలే దని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ అన్నారు. గురు వారం జమ్మికుంట మండలం అను బంధ సంఘాల సమీక్ష సమావేశాన్ని తునికి వసంత్ మాదిగ అధ్యక్షతన జమ్మికుంట లో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బెజ్జంకి అనిల్ మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ వర్గీక రణను అమలులోకి తీసుకురావ డంలో జాప్యం చేస్తున్నారని అన్నారు. కొంత మంది మాల ఎంఎల్ఏలు కాంగ్రెస్ పార్టీ విధానాన్ని, రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రకటనను , చేవెళ్ళ డిక్లరేషన్ ను ధిక్కరించి మాట్లాడుతున్న వారిని కాంగ్రెస్ పార్టీ నుండి ఎందుకు సస్పెం డ్ చేయడం లేదు అని ప్రశ్నించా రు.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి , కేఆర్ నాగరాజులు పెడుతున్న సభల వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రొత్బలం ఉందని అన్నారు.మాలల మాట విని ఎస్సీ వర్గీకరణ లేకుండానే టిచర్ ఉద్యోగాలు భర్తీ చేసి రేవంత్ రెడ్డి మాదిగ జాతికి ద్రోహం చేశాడని అన్నారు. అసెంబ్లీలో ఇచ్చిన మాటకే కట్టుబడి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ ప్రజల్లో విశ్వాసం కోల్పో యడని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.అలాగే ఎస్సీ వర్గీక రణ జరిగేంత వరకు ఉద్యోగ నియామ కాలు నిలిపివేయాలని డిమాండ్ చేశా రు.ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మరో పోరాటానికి మాదిగ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో రెనుకుంట్ల సాగర్ మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు ఎర్ర ఆదిత్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాంపెల్లి శ్రీనివాస్ మాదిగ,ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు దండు అంజయ మాదిగ ,ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిది అంబాల రాజేం దర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయ కులు అంబాల మధునయ్య మాదిగ ,ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి గుండ్ల గణ పతి మాదిగ,నాయకులు మోలుగురి అశోక్ మాదిగ, జిల్లా నాయకులు రాచ పల్లి సదానందం,దొడ్డే అనిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# వృథాగా నిర్మాణాలు - కార్మికుల వెతలు

### – సింగరేణి అధికారులు తీవ్ర నిర్లక్ష్యం

### – వృథాగా మారిన రూ. 25 లక్షలతో నిర్మించిన మాంసం విక్రయా కేంద్రం

### – బీజేపీ మండలాధ్యక్షుడు మొల్మూరి శ్రీనివాస్



**రామగిరి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి ):**

సింగరేణి అధికారుల నిర్లక్ష్య వైఖరితో కార్మికులకు వెతలు తప్పడం లేదని బీజేపీ మండలాధ్యక్షుడు మొల్మూరి శ్రీనివాస్ అసహనం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ రూ.25 లక్షలతో నిర్మించిన మాంసం విక్రయ కేంద్రం అధి కారుల నిర్లక్ష్యానికి గురై అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్నారు. సింగరేణి ప్రాంత నివాస సముదాయాల కాలనీలలోనీ కార్మికులకు నాణ్యమైన మాంసాన్ని అందించేందుకు, వర్తకులను ఒకే దగ్గర వ్యాపారం ఏర్పాటు చేసుకొ నుటకు వీలు కల్పిస్తూ సింగరేణి స్థలంలో రూ.25 లక్షల వ్యయాన్ని ఖర్చు చేసి, నిర్మించి సంవత్సరాలు గడిచిన వినియోగంలోకి రాకపోవడం వెనుక అంతర్యం ఏమిటోనానీ అనుమానం వ్యక్తం చేశారు., అధికారులు అలసత్వంతో మాంసం విక్రయశాల వృథాగా మారడంతో సింగరేణి కార్మికులకు వెతలు తప్పడం లేద న్నారు.ఏదో ఒక కార్యక్రమం పేరుతో కాలనీ పరిసరాలలో పర్యటిస్తున్న సింగరేణి అధికారులు, అసలు ఈ విక్రయశాల ఉందనే విషయాన్ని కూడా మర్చిపోయారని ఎద్దేవా చేశారు. కార్మికుల సౌలభ్యం కొరకు లక్షలు వెచ్చించి నిర్మించిన మాంసం విక్రయశాలపై ఆర్జీ–3 ఏరియా జీఎం నరేంద్ర.సుధాకర్ రావు ఇప్పటికైనా దృష్టి సారించి అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బీజేపీ సెంటి నరి కాలనీ టౌన్ అధ్యక్షుడు తీగల శ్రీధర్, నాయకులు ఎండి.జానీ, సంతు, బాలయ్య, శంకర్, మెరుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద శక్తుల నుంచి తెలంగాణ ను రక్షించుకోవాలి

### శ్రామికుల ఐక్యతను బలోపేతం చేయాలి

### మత సామరస్యాన్ని కాపాడాలి

### వామపక్ష పార్టీల నాయకులు



**గోదావరిఖని, నవంబర్ 21 (ప్రజాజ్యోతి)**

మతోన్మాద శక్తుల నుంచి తెలంగాణను రక్షించుకో వాలని పలువురు వామపక్ష పార్టీల నాయకులు పిలు పునిచ్చారు.గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో వామ పక్ష పార్టీల ఆధ్వర్యంలో మతోన్మాద వ్యతిరేక సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం,సీపీఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య,సీపీఐ (ఎం ఎల్ ) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నంది రామయ్య,సీపీఐ (ఎం ఎల్ )న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కే రాజన్న, సిపిఐ (ఎం ఎల్ ) రాష్ట్ర నాయకులు ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తుందని ఆరోపించారు.రా జ్యాంగాన్ని ఖూనిచేస్తూ,ప్రజల మధ్య భావోద్వేగాల నురెచ్చగొడుతుందని మండిపడ్డారు.కులం,మతం పేరుతో రాజకీయాలు చేయడం సరికాదన్నారు. కులం,మతం,ప్రాంతం పేరుతో పాలక వర్గ పార్టీలు ప్రజల ఆలోచనలు వక్రమార్గం పట్టిస్తున్నాయని వాపోయార.మహిళలు,దళితులు,ఆదివాసీల పై దాడులు,దౌర్జన్యాలు,అత్యాచారాల పట్ల ఎలాంటి పట్టింపు లేదన్నారు.బిజెపి ప్రభుత్వ విధానాల పై ప్రజ లను చైతన్య పరచడానికి మతసామరాస్యాన్ని కాపా డటమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు.ప్రజా సమస్యలు,పౌర హక్కులు,లౌకిక ప్రజాస్వామ్యం,సా మరస్యం,రాజ్యాంగ విలువల పరిరక్షణం,నిరంకుశ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా మతోన్మాదం,కులో న్మాదం,రాజకీయాలకు తెలంగాణలో స్థానం లేదని చాటి చెప్పాలన్నారు.ఆర్ఎస్ఎస్,బిజెపి మతోన్మాదా నికి వ్యతిరేకంగా పోరాడాలి పిలుపునిచ్చారు.ఈ సదస్స లో జిల్లా వామ పక్ష పార్టీల నాయకులు కే.కన కరాజు,ఎం మహేశ్వరి, జూపాక శ్రీనివాస్, ఈ.నరేష్,ఈ రామకృష్ణ,గౌతమ్ గోవర్ధన్,వేల్పుల కుమారస్వామి, ఐ.కృష్ణ, రమేష్,గుండేటి మల్లేశం, మోహన్, బి.అశోక్,ఉపేందర్,చంద్రశేఖర్,మేరుగు చంద్రయ్య,గుమ్మడి వెంకన్న పాల్గొన్నారు.

# సామాజిక సేవలతో ముందున్న వికాస తరంగిణి

### ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమరవెల్లి భాస్కర్



**సుల్తానాబాద్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి )**

సుల్తానాబాద్: వికాస తరంగిణి ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక, సామాజిక, ఆరోగ్య పరిరక్షణ సేవలు నిర్వహిస్తూ సమాజంలో కిలక పాత్ర పోషిస్తుందని సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమరవెల్లి భాస్కర్ అన్నారు...శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో సుల్తానాబాద్ వికాస తరంగిణి శాఖ 237 ఆధ్వ ర్యంలో స్వర్ణామృతప్రాసన ఔషధ గుళికల మందు పంపిణి కార్యక్రమం గురు వారం నిర్వహించడం జరిగింది .ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ ప్రతినెల పుష్యమీ నక్షత్రం ఉన్న రోజున స్వర్ణామృత ప్రాసన ఔషధ గుళికల మందు చిన్న పిల్లలకు పంపిణీ చేయడం గత కొన్ని నెలలుగా కొనసాగుతున్నదని, జీరో నుండి 16 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలు ఇట్టి మందు వినియోగించుకున్నచో వారికి జ్ఞాపకశక్తి, రోగ నిరోధక శక్తి,మేధాశక్తి పెంపొందించబడునన్నారు . మాటలు రాని పిల్లలకు మాటలు వచ్చుటకు తోడ్పడునని, రోగ నిరోధక శక్తి పెంపొందిం చడం వలన పిల్లలకు తరచుగా వచ్చే సీజనల్ వ్యాధులు కూడా రాకుండా ఉండే అవకాశం ఉందని, ఇట్టి ముందు హైదరాబాదు మచింతల్ లో ఉన్న జీయర్ ఆయుర్వేదిక్ యునివర్సిటీ ఆసుపత్రి నందు తయారు చేయబడినదని వివారిం చారు .తమ తమ పిల్లల కోసం వారి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ కోసం ఇట్టి సద వకాశాన్ని వినియోగించుకొనగలరని కోరారు.. సుల్తానాబాద్ వికాస తరం గిణి శాఖ చీఫ్ కోఆర్డినేటర్ సాదుల సుగుణాకర్ మాట్లాడుతూ స్వర్ణామృత ప్రాసన గుళికలు ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో పంపిణీ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి కోఆ ర్డినేటర్లు పొదిళ్ల రమేష్ గొట్టం రమేష్ గసిగంటి రవీందర్, ప్రసాద్ ,జూపాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కోతుల సమస్యను పరిష్కరించాలని కమిషనర్ కు వినతి



**హుజురాబాద్, నవంబర్ 21, ప్రజా జ్యోతి :**

హుజురాబాద్ పట్టణంలో కోతుల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకో వాలని 26వ వార్డు కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య – నర్సింహారెడ్డి మున్సిపల్ కమి షనర్ సమ్మయ్య గారికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ... పట్టణంలో కోతుల బెడద అధికంగా ఉందని, ప్రజలు బయటికి రావాలంటేనే భయపడుతున్నారని తెలిపారు. ప్రతినిత్యం కోతులు ఎవరినో ఒకరిని గాయపరుస్తున్నాయని తెలిపారు. వందల సంఖ్యలో కోతులు రోడ్లపై, గోడలపై ఇళ్లపై యధేచ్చగా సంచారం చేస్తూ ఉండడంతో మహిళలు వృద్ధులు పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే రోగులు, రెవెన్యూ, పోస్ట్ ఆఫీస్, పోలీస్ స్టేషన్ ఇతర కార్యాలయాలకు వచ్చే సందర్శకులు, ఇందిరా మార్గంలోని వ్యాపారులు కోతుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలి పారు. సుదీర్ఘకాలంగా ఈ సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్నారని, మున్సిపా లిటీ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి కోతుల బెడదను నివారించాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో 26 వ వార్డు యూత్ నాయ కులు తిప్పబత్తిని విజయ్, పళ్ళ కిషోర్ తదితరులు ఉన్నారు.

# ఓటర్ నమోదు సవరణలకు ప్రత్యేక క్యాంపు

## జమ్మికుంట తహశీల్దార్ రమేష్ బాబు

జమ్మికుంట, నవంబర్21,ప్రజాజ్యోతి:



జమ్మికుంట మండలంలోని 18సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటర్ గా నమోదు చేసుకొనుటకు, ఓటర్ జాబితాలో చేర్పులుమార్పులుతొలగింపులు సవరణకై భారత ఎన్నికల సంఘం వారి ఆదేశానుసారం ప్రత్యేక క్యాంపును రెండురోజులు ఏర్పాటు చేసినట్లు జమ్మికుంట తహశీల్దార్ రమేష్ బాబు తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1జనవరి2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు క్రొత్త ఓటర్లుగా నమోదు చేయుటకు,ఓటర్లజాబితాలో చేర్పులు,మార్పులు,తొలగింపులు,సవరణలకై ఎన్నికల సంఘం వారి ఫారం 6, 7, 8, క్లైయిమ్ లు దరఖాస్తు చేయుటకు 23,24నవంబర్2024 రెండు రోజులు పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపైన్ డేస్ నిర్వహిస్తున్నామని తెలిపారు.. సంబంధిత బి ఎల్ ఓ పోలింగ్ కేంద్రాలలో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# చొప్పదండి లో ఘనంగా మత్స్యకార, మహాసభ దినోత్సవం

చొప్పదండి,నవంబర్21 (ప్రజా జ్యోతి):

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు చొప్పదండిలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చౌరస్తా వద్ద మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండాలు ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు చీకట్ల లచ్చయ్య, అధ్యక్షుడు కుందేళ్ళ బాలకిషన్, ఉపాధ్యక్షులు పిడుగు తిరుపతి, చిల్ల ఐలయ్య, మందనరసయ్య, యామ రమేష్, ఈర్ల స్వామి, మల్లేశం, గిడుగు రాజేశం పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైన సైనిక్ విద్యార్థులు



చొప్పదండి, నవంబర్21 (ప్రజా జ్యోతి):

చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు ఈనెల 28న జరిగే జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ డైరెక్టర్ కెసి రావు తెలిపారు. రిశ్వంత్ (10వ తరగతి), హర్షిత్ (9వ తరగతి), తేజేశ్వర్ (8వ తరగతి) కరీంనగర్లో జరిగిన మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు 2024టాలెంట్ టెస్టులో విజయం సాధించి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ కాళహస్తి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, లైబ్రేరియన్ సుధాకర్ రెడ్డి తదితరులు అభినందించారు.

# భర్త ,పిల్లలను వదిలి ప్రియుడితో...

చొప్పదండి,నవంబర్21 (ప్రజా జ్యోతి):

భర్త, పిల్లలను వదిలి ప్రియునితో పారిపోయి 20 రోజుల తర్వాత ఇల్లు చేరుకున్న ఒక మహిళ ఉదంతం చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం గుమ్లాపూర్ గ్రామానికి చెందిన వివాహిత మహిళ దేశాయిపేటకు చెందిన ఒక యువకుడితో ఇల్లు వదిలి వెళ్ళిపోయింది. ఇద్దరు పిల్లలు ఉన్న సదరు మహిళ ఇంట్లో ఉన్న రెండు లక్షల నగదు, బంగారు ఆభరణాలతో వెళ్లిపోయిందని భర్త పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కాగా ప్రస్తుతం భర్త తనతో కాపురానికి నిరాకరిస్తున్నాడని, తనను పెళ్లి చేసుకోమంటే ప్రియుడు కూడా ఒప్పుకోవటం లేదని గ్రామస్తులు పేర్కొన్నారు. వివాహిత మహిళ పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా తయారైందని, ప్రియుని మోజులో పడి పచ్చని సంసారాన్ని నాశనం చేసుకుందని పలువురు వ్యాఖ్యానించారు. అక్రమ సంబంధాల మోజులో పడి అబం, శుభం ఎరుగని పిల్లల భవిష్యత్తు నాశనం చేయవద్దని పలువురు ఈ సంఘటనపై మాట్లాడుతూ అన్నారు.

# తీన్మార్ మల్లన్న టీం కమిటీల నియామకం

జమ్మికుంట,నవంబర్ 21,ప్రజాజ్యోతి:



హుజురాబాద్ నియోజకవర్గం తీన్మార్ మల్లన్న టీం తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు మదాం రజిని కుమార్ గారు మరియు ఉపాధ్యక్షులు భావన గారి ఆదేశాలనుసారం హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ కొంగంటి రాజ్ కుమార్.ఉపాధ్యక్షులు దాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు నియమించినట్లు తెలిపారు..మాలన్న టీంలో ఎన్నో సంవత్సరాల నుంచి చేస్తున్నటువంటి టీం సభ్యులను మండల అధ్యక్షులు గా ఎన్నుకోవడం జరిగిందని అందులో జమ్మికుంట నేదురు కుమార్ స్వామి,వీణవంక వినయ్ చందర్,కమలాపూర్ కోవరాజ్ సాగర్,ఇల్లందకుంట దేవరాజ్ లను నియమించడం జరిగిందని తెలిపారు. . హుజురాబాద్ మండలానికి అధ్యక్షులుగా స్టేట్ టీం లో మెంబర్ చేసినటువంటి బండ రమేష్ మృతి పట్ల వారికి తీన్మార్ మల్లన్న టీం తరపున సంతాపం తెలియజేశారు...రానున్న రోజుల్లో ప్రతి మండల గ్రామంలో కమిటీలు వేయడం జరుగుతుంది.ఇకపోతే పేదలకు అందుబాటులో ఉండేలాగా రానున్న రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గం లో క్యూ న్యూస్ కార్యాలయాన్ని కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని,తీన్మార్ మల్లన్న టీం అంటే పార్టీలకు అతీతంగా ఎప్పుడు పేద ప్రజలకు అండగాను ఎక్కడైనా కూడా అన్యాయం జరిగినా అవినీతి జరిగినా మాట్లాడుతూ అక్రమాలను అన్యాయాలను వెలికితీస్తూ తీన్మార్ మల్లన్న టీం పేదల పక్షాన ఎప్పుడు ముందు ఉంటుందని అన్నారు... ఇప్పుడు ఉన్నటువంటి మండల అధ్యక్షుడు,కొత్తగా టీంలో చేరుతున్నటువంటి సభ్యులు కూడా పేద ప్రజల తరపున నిలబడి పేద ప్రజలు తరపున కొట్లాడుతూ తీన్మార్ మల్లన్న టీం యొక్క ఆదేశాలను పాటిస్తూ పనిచేయాలని హుజురాబాద్ నియోజకవర్గం తరపున తెలియజేస్తూ ఏదైతే రానున్న రోజుల్లో ప్రతి గ్రామంలో ప్రతి గడపలో తీన్మార్ టీం సభ్యుడు ఉండేలాగా కార్యాచరణ తీసుకోబడుతుందని తెలిపారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

★ జెండా ఆవిష్కరించిన జిల్లా ఉపాధ్యక్షుడు రావిశెట్టి చంద్రయ్య

★ రాబోయే ఎన్నికల్లో ముదిరాజుల ఐక్యత స్ఫూర్తిని చాటాలని పిలుపు

సైదాపూర్ నవంబర్21 (ప్రజాజ్యోతి)



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెంకటేశ్వర్లపల్లె గ్రామంలో మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు రాయి శెట్టి చంద్రయ్య ముదిరాజ్ జెండా ఆవిష్కరణ చేసి సీట్లు పంపిణీ చేశారు.అనంతరం రాయిశెట్టి చంద్రయ్య మాట్లాడుతూ ముదిరాజులు కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న బీసీ డీ నుండి బీసీ ఏలోకి మార్చేందుకు, 50సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు చేనేత,గీత కార్మికులకు ఇస్తున్నట్లు మత్స్యకారులకు కూడా పింఛను ఇచ్చే విధంగా రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సీఎం దృష్టికి తీసుకుపోవాలని చంద్రయ్య కోరారు.ముదిరాజులను రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా ఆదుకునేందుకు మంత్రివర్యులు ప్రత్యేక చొరవ చూపించి తద్వారా ముదిరాజులకు న్యాయం చేకూర్చాలని కోరారు.మత్స్యకారులు ఐక్యత స్ఫూర్తిని చాటుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లపల్లె ముదిరాజ్ సంఘం నాయకులు రాయిశెట్టి రఘుపతి,గాజరవేణి మల్లయ్య,రాయిశెట్టి ఐలయ్య,పుట్ట చంద్రయ్య,భాషవేణి సంపత్,గాజరవేణి వెంకటస్వామి,ముదిరాజ్ సంఘ సభ్యులు,యువకులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



ముత్తారం నవంబర్,21 (ప్రజాజ్యోతి)

మండలంలోని వెంకట లక్ష్మీ గార్డెన్ లో మంథని పట్టణనికీ చెందిన ఎడ్ల కిష్టయ్య పుత్రుడు సాయి కుమార్ – శ్రీజ వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతి పెద్ది కిషన్ రెడ్డి వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు, పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి మాజీ సర్పంచ్ నూనే కుమార్ బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా భూపతి సంతోష్ ఎన్నిక

జమ్మికుంట, నవంబర్21,ప్రజాజ్యోతి:



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా భూపతి సంతోష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి, కార్యదర్శి కుడుతాడి బాబురావు ల ఆధ్వర్యంలో ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా రానున్న రోజులలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టు ఎదురుకొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, యూనియన్ అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తిరుపతి,కార్యదర్శి బాపురావు, ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, వెంకట్రాజ్యం,జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డ రాజేంద్రప్రసాద్, సౌడమల్ల యోహాన్, ఏబుషి సంపత్ ఖాజా ఖాన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

ముత్తారం నవంబర్, 21 (ప్రజా జ్యోతి)

మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామం లో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మత్యకారుల ఐక్యతను చాటుతూ గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు, కుల పెద్దలు ప్రెసిడెంట్ మూగ సంపత్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం జెండా ఎగరవేశారు. ముదిరాజ్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుటుంబ సభ్యులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గానికి సైదాపూర్ లో ఘన సన్మానం

★ మంత్రి పొన్నం ప్రభాకర్ కు రుణపడి ఉంటామన్న పాలకవర్గం

సైదాపూర్ నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మొట్టమొదటి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్ నియామకం కాగా గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సైదాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సైదాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. వైస్ చైర్మన్ గా న్యాదండ్ల రాజ్ కుమార్, డైరెక్టర్లుగా నెల్లి సదానందం, మహమ్మద్ చోటేమియా, పల్లె గోపాల్ రెడ్డి, బొల్లం సమ్మయ్య, పెద్ది తిరుపతి, బైరి రాజు, చల్లూరి రాజయ్య, మద్దూరి రజిత రవీందర్ రెడ్డి, ఎర్రల శ్రీనివాస్, తాళ్లపెల్లి వెంకటేశం, ఉడికే రాజశేఖర్ లు నియమితు లయ్యారు. సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు నూతన పాలకవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. సైదాపూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వీట్లు పంపిణీ చేసి, శాలువాలతో పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు గుండారపు శ్రీనివాస్, కొత్త మల్లారెడ్డి, సారబుడ్ల రాజిరెడ్డి, పల్లెని రవీందర్ రావు, కూతురు విధ్వాన్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కొడగాని మోహన్ రావు, బొమ్మగాని రాజు గౌడ్, ప్రముఖ డాక్టర్ పోతరాజు శ్రీని వాస్, గర్రెపల్లి బాలవికాస అధ్యక్షులు కొడగాని కిషన్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ వేముల కొమురయ్య, వెన్నంపల్లి సింగిల్ విండో డైరెక్టర్ కొడగాని మోహన్ రావు, ఆరే సంక్షేమ సం ఘం మండల అధ్యక్షులు వర్నే సతీష్, దారిపల్లి సమ్మయ్య, ఆరెపల్లి కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు అవునూరి శ్రీనివా స్, మల్లయ్య అనగోని శ్రీనివాస్, కాశబోయిన రవీందర్, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కార్మిక సమస్యల పరిష్కారానికి జీఎంలా సానుకూల స్పందన

– ఆర్జీ–3 ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి

రామగిరి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):

ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల కార్మిక సమస్యల పరిష్కారానికి యాజమాన్యం సానుకూలంగా స్పందించినట్లు ఆర్జీ–3 ఏరియా ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆర్జీ–3 కార్యాలయంలో జరిగిన ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి, వసతుల కల్పనపై జీఎంలు సుధాకర్ రావు, వెంకటేశ్వర్లతో చర్చించినట్లు ఆయన తెలిపారు. ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో వివిధ హోదాలలో ఉన్న ఖాళీలను అడ్రియాల ప్రాజెక్ట్ ఉద్యోగులతో భర్తీ చేయడం, ఓ.సి.–2 లోని డంపర్లు, డోజర్లలో ఎయిర్ కండిషనర్ మరమ్మత్తులు చేయడం, సెంటినరీ కాలనీ నుండి గోదావరి ఖని వరకు ప్రస్తుతం ఉన్న రహదారిని 4 లైన్ల రహదారిగా విస్తరించడం, సెంటినరీ కాలనీలో ఎదుర్కొంటున్న నీటి సరఫరా సమస్యను అధిగమించడం, సి.హెచ్.పి. ఉద్యోగులకు 2023–24 సంవత్సరానికి సంబంధించిన స్పెషల్ నెలవారి ఇన్సెంటివ్ చెల్లించడం, ఉత్పత్తి నెలలలో ఉద్యోగులను ప్రోత్సహించడం కోసం స్పెషల్ ఇన్సెంటివ్, అడ్రియాల గనిలో త్రాగునీటి సరఫరా కోసం అదనంగా ఇంకొక ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేయడం, జీఎం కార్యాలయంలోని ఉద్యోగుల కోసం నూతన ఫర్నిచర్ ప్రత్యేక క్యాబిన్లు ఏర్పాటు చేయడం, ప్రధాన రహదారి నుండి సి.హెచ్.పి. మ్యాన్.వే వరకు ఉద్యోగుల రాకపోకల కోసం ప్రత్యేక దారి ఏర్పాటు చేయడం, ప్రస్తుత ప్రధాన రహదారి ఎత్తుకు అనుగుణంగా కాలనీలలోని అంతర్గత రోడ్లు నిర్మించడం, ఇ.పి. ఆపరేటర్లకు గ్రేడ్ పదోన్నతి కల్పించడంపై చర్చించిన్నట్లు తెలిపారు. ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, అదేవిధంగా కార్పొరేట్ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని జీఎంలు సుధాకర్ రావు, వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించినట్టు తెలపారు. ఈ చర్చల్లో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు గడ్డం తిరుపతి, ఎ.రామారావు, సాయికృష్ణ, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, ఎస్వోటుజిఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ, ప్రాజెక్ట్ అధికారులు కొలిపాక నాగేశ్వరరావు, సీహెచ్.వెంకటరమణ, డిజిఎం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం కూడా పాల్గొన్నారు.




# మత్స్యకారులు ఆర్థిక అభివృద్ధిని సాధించాలి

★ ప్రశంస పత్రంను అందుకున్న చిగురుమామిడి అధ్యక్షుడు చెరుకు సంజీవ్

చిగురుమామిడి నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

మత్స్యకారులు ఆర్థిక అభివృద్ధి సాధించాలని, మత్స్య సహకార సంఘాలకు ఆదర్శంగా నిలిచే వారిని గుర్తించి మచ్చ కార్మికుల దినోత్సవం సందర్భంగా సన్మానం చేయడం జరుగుతుందని జిల్లా మత్స్యశాఖ అధికారి రామానుజ చార్య, జిల్లా మత్స్యశాఖ అధికారి విజయభారతిలు తెలిపారు. గురువారం ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవం సందర్భంగా జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలోని ఎల్ఎండి చేపపిల్లల విత్తన కేంద్రంలో ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని చిగురుమామిడి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు చెరుకు సంజీవ్ కు సంగం అభివృద్ధికి, సంఘాన్ని ప్రోత్సహించి అందరిని ఏకతాటిపై తెచ్చి సంఘం అభివృద్ధిలో సభ్యుల సహకారంతో ముందుకు తీసుకువెళ్లిన అధ్యక్షులకు మత్స్య కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సంఘాన్ని ప్రోత్సహించినందుకు జిల్లా సహకార అధికారి రామానుజ చార్య, జిల్లా మత్స్యశాఖ అధికారి విజయభారతి చేతుల మీదుగా ప్రశంసపత్రంను చెరుకు సంజీవ్ ముదిరాజ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ పెసరు కుమారస్వామి ముదిరాజ్, జిల్లా సహకార సంఘాల డైరెక్టర్లు జక్కుల బాబు, సంఘం యొక్క సభ్యులు పాల్గొన్నారు.




# కృష్ణవేణిలో 950 మంది విద్యార్థులకు ఉచిత దంత పరిక్షలు




రామగిరి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):

రామగిరి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో 950 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. గురువారం స్కూల్ కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతిరెడ్డి ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ లా ఆధ్వర్యంలో గోదావరిఖని శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ వారిచే డెంటల్ డాక్టర్స్ రేణుక, సిరి చందన, శివ క్రిష్ణలు 950 మంది చిన్నారులకు దంత పరీక్షలు చేసి, విద్యార్థులకు అవగాహన కార్యక్రమంతో పాటు, ఉచితంగా మందులను పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# 24న మంథని లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవం

– ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి

– మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్

రామగిరి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):

ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో భాగంగా నవంబర్ 24న మంథనిలోని శివ కిరణ్ గార్డెన్స్ లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ ఒక ప్రకటనలో కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజా ప్రతినిధులు హాజరవుతున్న ఈ విజయోత్సవ కార్యక్రమంలో రాష్ట్రం నుంచి ప్రజా ప్రభుత్వం పిలిచింది అనే కళా బృందం డప్పుల.నాగరాజు సారథ్యంలో మంథని ప్రాంతానికి విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ కళా ప్రదర్శనలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నవంబర్ 24న మంథని శివ కిరణ్ గార్డెన్స్ లో జరగనున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# ప్రపంచ మత్స్య కార్య దినోత్సవ సంబరాలు

ప్రజాజ్యోతి, నవంబర్ 19, జగిత్యాల

జగిత్యాల పట్టణంలో స్థానిక మంచి నీళ్ల బావి చౌరస్తాలో ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవ కార్యక్రమాన్ని ముదిరాజులు మరియు ఘనంగా నిర్వహించడం జరిగింది తెలంగాణ ముదిరాజ్ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నీలం పెద్దులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. నీలం పెద్దులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరడమైనది కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడితే ముదిరాజులను బిసి డి నుంచి బిసి ఏకు గ్రూపులో మారుస్తానని మాట ఇవ్వడం జరిగింది కనుక వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలుపుకొని ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీడీ నుంచి బీసీఏకు మార్చాలని కోరుతున్నాము కనుక ముదిరాజుల ముఖ్య వృత్తి మత్స్యకార వృత్తి కనక యావత్ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సామాజిక వర్గాన్ని ఇచ్చిన మాటను నిలుపుకోవాలని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నీలం పెద్దులు జగిత్యాల పట్టణ అధ్యక్షులు జంగిలి రాజేష్ కౌన్సిలర్ పంబాల రాము, ముదిరాజ్ యూత్ నాయకులు నాంచార్ రాజు, కట్ట గంగాధర్, బొజ్జ రామకృష్ణ, గండి గంగ రాజం, సబ్బని మారుతి, జంగా తిరుపతి, కుక్కల ధర్మేందర్, జిగురు శేఖర్, కొక్కు భీమయ్య, జనైపురం గణేష్ మరియు ముదిరాజ్ నాయకులు సంఘ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది.

